విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 21, మార్చి 2024

ఎన్నికల నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలు-ఎంపీడీవో

విశాలాంధ్ర -నంద్యాల రూరల్ : నంద్యాల మండలంలోని ఆయా గ్రామాల్లో అధికార మరియు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకుల చిత్ర పటాలు తొలగించాలని ఎంపీడీవో సౌభాగ్యం అధికారులకు సూచించారు. బుధవారం నంద్యాల ఎంపీడీవో సౌభాగ్యం తన సిబ్బందితో కలిసి గ్రామాల్లో పర్యటించారు. మండలంలోని పెద్దకొట్టాల, అయ్యలూరు, చాబోలు గ్రామాలలో సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటాలతో పాటుగా గ్రామాల్లో ప్రధాన కూడళ్లలోని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు ముసుగులు వేసి వాటితో పాటు పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను తొలగించారు.ప్రధానంగా ప్రభుత్వ అధికారులు సచివాలయ సిబ్బంది ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న ఎన్నికలు నిబంధనలు పాటించక పోయిన రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కఠినమైన చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు. ముఖ్యంగా ఎన్నికల నిబంధనలు కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యేవరకు నిబంధనలు వర్తిస్తాయని ఆమె పేర్కొన్నారు. మండలంలోని గ్రామాల్లో పాఠశాలలు, సచివాలయాలు మరియు ప్రభుత్వ వైద్యశాలల్లోనూ ముఖ్యమంత్రి చిత్రపటాలు కానీ రాష్ట్ర మంత్రుల చిత్రపటాలు కానీ ఉన్న యెడల ఎన్నికల నిబంధన మేరకు తొలగించాలని అలాగే రాతిబండల మీద ఉన్నచో ముసుగులు వేయాలని లేనిపక్షంలో అటువంటి చోట స్టిక్కర్లు వేసి అతికించాలని ఆమె తెలియజేశారు. ఈమె వెంట పంచాయతీ కార్యదర్శులు షేక్ అక్బర్ వలి,మల్లి నరేంద్ర, భార్గవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన సీపీఐ పోరాటం-వంతెన మంజూరు

విశాలాంధ్ర-డోన్ : సీపీఐ పోరాటం ఫలితంగానే వెంకటనాయుని పల్లి అండర్ బ్రిడ్జి మంజూరయ్యింది. దీంతో అండర్ బ్రిడ్జి ద్వారా అటు వైపు వెళ్లే గ్రామాల ప్రజలు అండర్ బ్రిడ్జి కాకుండా.... యథా విధంగా ఉండాలని సీపీఐ కార్యాలయాన్ని సంప్రదించారు. దీంతో అండర్ బ్రిడ్జి వద్దని పలు దఫాలుగా ఉద్యమాలు నిర్వహించారు. రైల్వే అధికారులకు, నంద్యాల జిల్లా కలెక్టర్, కర్నూలు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో రైల్వే అధికారులు స్పందించి అండర్ బ్రిడ్జిని డబుల్ బ్రిడ్జిగా మార్చి మంజూరు చేశారు. ఈ మేరకు బుధవారం రైల్వే అధికారులు, సర్వేర్లు వచ్చి పరిశీలించారు. రైల్వే అధికారులు సీపీఐ జిల్లా కార్యదర్శి యన్. రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె. రాధాకృష్ణ,సీపీఐ మండల కార్యదర్శి పులిశేఖర్ పిలిపించి సర్వే చేశారు. దీంతో ఆయా గ్రామాల సీపీఐ పోరాటం ఫలితంగా డబుల్ బ్రిడ్జి వచ్చిందని సీపీఐ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.వీరి వెంట సీపీఐ మండల సహాయ కార్యదర్శులువరద రాజు,పీరా, తిమ్మాపురం శాఖ నాయకులు సురేష్, సూర్య చంద్రుడు తదితరులు ఉన్నారు.

దంతాలు శుభ్రంగా ఉన్నప్పుడే వ్యాధులు దూరం అవుతాయి-డీఎంహెచ్‌వో

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : కుటుం బంలోని ప్రతి ఒక్కరూ నోటిని, దంతాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు రాకుండా ఆరోగ్యంగా ఉంటారని నంద్యాల జిల్లా డీఎంహెచ్‌వో డా. వెంకటరమణ, మున్సిపల్ ఆరోగ్య వైద్యాధికారి డా.అంకిరెడ్డిలు తెలిపారు. బుధవారం జాతీయ ఓరల్ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబంలో ప్రతిఒక్కరూ నోటిని దంతాలను శుభ్రంగా చేసుకుని జాగ్రత్తలు తీసుకున్నప్పుడే పలు వ్యాధులు రాకుండా దూరం అవుతాయన్నారు. అలాగే ఉదయం అల్పా హారం తర్వాత రాత్రి వేళ భోజనానంతరము సున్నితమైన 'బ్రస్'తో నోటిని, దంతాలను రెండు పర్యాయాలు శుభ్రం చేసుకోవాలన్నారు.అలాగే ప్రతి మూడు మాసాములకు ఒక సారి 'బ్రస్'ను మార్చుకోవాలన్నారు.తీపి పదార్థాలు తిన్నప్పు డు తప్పనిసరిగా దంతాలు శుభ్రం చేసుకోవాలని సూచిం చారు. ముఖ్యంగా చిన్నపిల్లలు దంతాలను శుభ్రం చేసుకోవ దానికి ఇబ్బందులు పడుతుంటారని అందువల్ల తల్లి లేక సంరక్షకులు వారి బాగోగులు చూడాలని తెలిపారు. ప్రధానంగా పొగాకు వాడడంతోనే నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నార.

పొగాకుతో తయారయ్యే గుట్కా మరియు పవన్ పరాగ్ లాంటి పదార్థాలను వాడ రాదని వారు పేర్కొన్నారు. అలాగే చిన్న పిల్లల నుండి పెద్దల వరకు శీతల పానీయాలకు దూరంగా ఉండి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని వారు ఈసందర్భంగా తెలియజేశారు.ర్యాలీ కార్యక్రమంలో అత్యవసర చికిత్స వైద్యులు కాంతారావు, ఏఎన్ఎం లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ గుర్తుపై ఓటేసి కోట్లని గెలిపించండి

విశాలాంధ్ర-బేతంచెర్ల: మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆయన తనయుడు కోట్ల రాఘవేంద్ర రెడ్డి ప్రజలను ఇంటింటికి తిరుగుతూ కోరారు. పట్టణంలోని 16వ వార్డులో రాష్ట్ర క్రిస్టియన్ కార్యదర్శి మేకల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అధికారులను వైసీపి ప్రభుత్వం అరాచకాలతో రాజ్యమేలుతుందని, ప్రజలు సుభిక్షంగా ఉండాలన్న, యువతకు ఉద్యోగ అవకాశాలు, రైతులకు ఆర్థిక సాయం రూ.20 వేల రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు పథకాలు, వంటి పథకాలను అందించబోతున్నామని ప్రజల విజ్ఞత ఆలోచించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మరి మరి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గల ప్రసన్నలక్ష్మి, సీనియర్ నాయకులు భీమేష్ రెడ్డి, కౌన్సిలర్ అంజి, గూటం శివ, తిరుమలేష్ చౌదరి, కోట్ల గిరిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర– కొత్తపల్లి: గ్రామాల్లోనివాహనదారులు నిబంధనలు పాటించాలని ఎస్సై హరిప్రసాద్ తెలిపారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి లింగాపురం గ్రామాల మధ్యన వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్లపై వాహనాలు నడుపుతున్న వాహనదారులందరూ తప్పకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించాలి అన్నారు.వాహనాన్ని నడుపుతున్న వాహనదారులకు లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సందర్భం కావడంతో రోడ్లపై వెళ్తున్న ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో పోలీసులు ప్రసాద్ నాయక్ హరినాథ్ చౌదరి పాల్గొన్నారు.

కోర్ యంత్రంతో సీసీ రోడ్ల తనిఖీ

విశాలాంధ్ర-రుద్రవరం: మండల పరిధిలోని నాలుగు గ్రామాల్లో క్వాలిటీ కంట్రోల్ అధికారులు కోర్ యంత్రంతో సిసి రోడ్లను బుధవారం తనిఖీ చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పేరూరు, ఆర్.కొత్తపల్లె, తిమ్మనపల్లె, హరినగరం గ్రామాల్లో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణం పూర్తవడంతో క్వాలిటీ కంట్రోల్ అధికారులు కోర్ యంత్రంతో సిసి రోడ్ల శాంపిల్లును సేకరించారు. సేకరించిన సిసి రోడ్ల శాంపిల్స్ ను క్వాలిటీ పరీక్షలు చేసేందుకు ల్యాబ్ కు పంపడం జరుగుతుందని క్వాలిటీ కంట్రోల్ ఏఈ అయాజ్ తెలిపారు.

ఆయన వెంట పంచాయతీరాజ్ ఏఈ వెంకటరాముడు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మహేష్, వేద, శ్రీనివాసరెడ్డి, కాంట్రాక్టర్లు తదితరులు ఉన్నారు.

మంత్రి బుగ్గనను ఇంటికి సాగనంపుదాం- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల

విశాలాంధ్ర-ప్యాపిలి : గత ఐదేళ్లుగా మంత్రి బుగ్గన పిట్ట కథలు, మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేశారని, రాబోయే ఎన్నికలలో ప్రజలు బుగ్గనను ఇంటికి సాగనంపాలని నిర్ణయించుకున్నారని తెలుగుదేశం పార్టీ డోన్ నియోజకవర్గ అభ్యర్థి కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని మాధవరం, గార్లదిన్నె,రాచర్ల,రామరత్నగిరి, గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి, బుగ్గన, సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత వీరికే దక్కిందని అంతేకాకుండా యువతకు ఉద్యోగాలు లేక మద్యపానం, గంజాయి వీటికి అలవాటు పడి వారి జీవితాలు నాశనం అవుతున్నాయని ఆయన అన్నారు. మంత్రి రెండు వేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని చెప్పడమే తప్ప ఆచరణలో ఏమాత్రం లేదని ఇప్పటివరకు డోన్‌లో వైద్యశాల, ఫ్యాపిలీలో నామావమాత్రంగా ఇంటి గ్రేటెడ్ మార్కెట్ శంకుస్థాపన చేయడం ఆశ్చర్యకరమని గత ఐదేళ్ల నుంచి మంత్రి ఏం చేస్తున్నారని ఆయనను ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు కాంట్రాక్టర్లకు డబ్బులు రావడం లేదని వారు వాపోతున్నారు కానీ ప్రభుత్వ మాత్రం ఏమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం డబ్బు రూ.100 కోట్లతో రాప్తాడు సభకు ఖర్చు చేశారని ఆయన అన్నారు. మేము ఎన్నో పదవులు చేశామని మేము ఎప్పటికీ అవినీతికి పాల్పడలేదని మాకు ప్రజలు దేవుళ్లని ఆయన అన్నారు. గార్లదిన్నెలో టీడీపీ నాయకుడు సుధాకర్ ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ నుండి వెంకట్ రాముడు, నాగరాజు, టీడీపీలో చేరారు. మా మాటలు నమ్మి మోసపోవద్దని నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని కావున రాబోయే ఎన్నికలలో ప్రజలు టీడీపీకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వరరావు యాదవ్, ఆయా గ్రామాల నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్, మాధవరం స్వామి, రాము కుమార్, ప్రణీత్ యాదవ్, శేఖర్ రెడ్డి, రజిని, మధుసూదన్ రెడ్డి, గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి వరుస కట్టిన వలసలు

విశాలాంధ్ర -కొలిమిగుండ్ల : కొలిమిగుండ్ల మండలం నుండి ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ లోకి క్యూ కడుతున్నారు. నెలరోజుల నుండిమండలంలోని ఏదో ఓ గ్రామం నుండి వరుసగా టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. పలువురు సైకిల్ ఎక్కుతుండటంతో మండల టీడీపీ శ్రేణుల్లో కొత్త జోష్ కనబడుతున్నది. బుధవారం మండల కేంద్రానికి చెందిన 50 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వీరిలో వైసిపి నేతలు కొప్పుల శివ, నరేంద్ర,కొప్పుల మధు, కుమార్, రాజేంద్రప్రసాద్ తదితరులతో సహా 50 కుటుంబాలు వాహనాలలో బనగానపల్లెకి వెళ్లి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. అలాగే అంకిరెడ్డిపల్లెకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు బాల దస్తగిరి, పుల్లయ్య,రామంజి,నారాయణస్వామి, శ్రీరాముల తో పాటు 40 కుటుంబాలు బీసీ సమక్షంలో సైకిల్ ఎక్కారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మూలే రామేశ్వర్ రెడ్డి, అందే రాము, నంద్యాల నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డకు 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర సమన్వయ కమిటీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఈనెల 28వ తేదీన ముఖ్యమంత్రి జగన్ మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్ర చేపట్టనున్నారు. అందులో భాగంగా బుధవారం బస్సు యాత్ర సమన్వయ కమిటీ సభ్యులు ఆళ్లగడ్డకు చేరుకోవడం జరిగింది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ముఖ్యమంత్రి టూర్ కో-ఆర్డినేటర్ తలశిల రఘురాంతో పాటు ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఈ కమిటీలో ఉన్నారు. ఆళ్లగడ్డకు వచ్చిన వీరిని రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారుడు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల నాని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. అందరూ కలిసి పట్టణ శివారులోని శిల్పా వెంచర్‌లోకి వెళ్లారు. జిల్లా పర్యటనలో భాగంగా నంద్యాలకు వస్తున్న సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి రాత్రిబస చేయాల్సి వస్తే శిల్పావెంచర్ సౌకర్యంగా ఉంటుందా లేదా అని వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర,ఎమ్మెల్సీలు ఇస్సాక్‌అహ్మద్, రామసుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

ప్రజలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం- మాజీ మంత్రి శిల్పా

విశాలాంధ్ర - నంద్యాల: శిల్పా కుటుంబం ప్రజాసేవ కోసం అంకితమై, ప్రజలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నామని మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 12వ వార్డు టీడీపీకి చెందిన చాంద్‌భాయ్ అతని అనుచరులు 50 మంది తో కలిసి వైసీపీ నాయకులు గన్నీ కరీం, జాకీర్,అన్వర్, అన్వర్ల ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో టీడీపీని వీడి వైసీపీలో చేరారు. వీరందరికీ శిల్పా మోహన్‌రెడ్డి వైసీపీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ 12వ వార్డులో టీడీపీలో ముఖ్య కార్యకర్తగా కరుడుగట్టిన నాయకుడిగా పనిచేసిన చాంద్ భాయ్, అతని అనుచరులు నేడు టీడీపీని వీడి వైసీపీలోకి రావడం అభినందనీయమన్నారు.



రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి అలాగే నంద్యాలలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన వీరందరూ సభ్యులతో పార్టీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. నేటి నుండి వైసీపీ బలోపేతానికి సైనికుల్లా ఉంటూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. అబ్దుల్లా, కలందర్, అల్తాఫ్, ఆసిఫ్, ఇస్మాయిల్, సోహెల్, ఇమ్రాన్, ముస్తఫా, బాబా, ఖాజా, షాకీర్, అహ్మద్ తదితరులు పార్టీలో చేరారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి ముందస్తు చర్యలు

విశాలాంధ్ర-నందికొట్కూరు: నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పట్టణ పురపాలక సంఘం కమిషనర్ సుధాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం తనచాంబర్లో విలేకరులతో మాట్లాడుతూ నేను బదిలీపై నందికొట్కూరు కు వచ్చి 20 రోజులు అవుతుందని నేను బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ప్రతిరోజు ఉదయం 6 గంటలకు రెండు వార్డుల చొప్పున తిరుగుతూ వార్డులలో ఏమైనా సమస్యలు ఉన్నాయని ప్రజలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. వేసవికాలం దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో ఎక్కడైతే నీటి సమస్య ఉందో ఆ వార్డులో మంచినీటి బోర్లు వేయించడం జరిగిందన్నారు.మా అదృష్టం వేయించిన బోర్లలో నీళ్లు పడడం జరిగిందని, అదేవిధంగా ఎప్పటికప్పుడు కాలువలలో డ్రైనేజీ కూడికతీతను జెసిబి సహాయంతో తీయించడం జరుగుతుందన్నారు. పట్టణంలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే ప్రజలు మా దృష్టికి తీసుకురావాలన్నారు. నేను వచ్చిన 15 రోజులకే ఎన్నికల కోడ్ రావడం జరిగిందన్నారు. ముందస్తుగా మున్సిపాలిటీ సిబ్బందితో పట్టణంలో ఎలాంటి గోడపత్రికలు, బ్యానర్లు లేకుండా చర్యలు తీసు కున్నామన్నారు. చిన్నచిన్న సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే విలేకరులు మా దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఏది ఏమైనా అందరం కలసి కట్టుగా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలక్షన్లు సజావుగా జరిగేందుకు ముందుకు పోదామన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి బాలమద్దయ్య, మున్సిపల్ డీఈ నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో ఇద్దరు ముద్దాయిల అరెస్టు

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ: మండల కేంద్రమైన చాగలమర్రిలో ఈనెల18న మార్కెట్ వేలం పాటల సందర్భంగా ఇమామ్ అనే వ్యక్తిని కత్తితో పొడిచి హత్య చేసిన కేసులో ఇద్దరు వ్యక్తులను బుధవారం అరెస్టు చేసినట్టు ఆళ్లగడ్డ డీఎస్పీ షేక్ షర్ఫుద్దిన్ తెలిపారు. స్థానిక సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ ఈనెల 18న చాగలమర్రి పంచాయతీ కార్యాలయంపైన సచివాలయం వద్ద జరిగిన నాలుగు వేలంపాటల్లో ఐదుగురు పాల్గొన్నారన్నారు. మధ్యాహ్నం ఇంచార్జి కార్యదర్శి వేలం పాటలు నిందితులకు మృతుని బంధువులకు జరిగిన వాగ్వివాదం హత్యకు దారి తీసిందన్నారు. దస్తగిరి, అబ్దుల్ ఖాదర్ అనే వ్యక్తులు అరెస్టు చేసి రిమాండ్‌కి పంపినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ట్రైన్ డిఎస్పి రఘువీర్, రూరల్ సీఐ హనుమంత నాయక్, ఎస్సై రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

అవోపా ఆధ్వర్యంలో శుద్ధజల యంత్రం ప్రారంభం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : స్థానిక పాత బస్టాండ్‌లో అవోపా ఆధ్వర్యంలో బుధవారం శుద్ధజల యంత్రంను పట్టణ ఎస్సై షేక్ నగీనా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆళ్లగడ్డలో గత 12 ఏళ్లుగా అవోపా ఆధ్వర్యంలో శుద్ధజల యంత్రం ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీరు అందిస్తున్న సంఘ ప్రతినిధులను ఆమె అభినందించారు. ఈకార్యక్రమంలో అవోపా జిల్లా వైస్ ప్రెసిడెంట్,డా. ఏవీ రామసుబ్రమణ్యం, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తొమ్మండ్రు వినోద్ కుమార్, మినరల్ వాటర్ ప్లాంట్ దాత గాదంశెట్టి రామచంద్రయ్య, అవోపా అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, గౌరవాధ్యక్షుడు ప్రభాకర్, నాగభరత్, పలుకూరు సురేష్‌బాబు, ఆరబెట్టి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ వైఫల్యాలే టీడీపీకి బలం

ఆళ్లగడ్డ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ

విశాలాంధ్ర-చాగలమర్రి : గడిచిన ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలే తెలుగుదేశం పార్టీకి బలంగా మారాయని, తమను నమ్ముకున్న వారికి అండగా ఉంటామని ఆళ్లగడ్డ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అఖిలప్రియ పేర్కొన్నారు. మండలంలోని ముత్యాలపాడులో వైసీపీకి చెందిన చెన్నం వెంకటనరసిం హుడు లింగమయ్య, ఓబులేసు, సురేష్, వెంకటేశ్వర్లు, శివ, శ్రీను, పుట్టారోగన్న, సుబ్బయ్య, రేడియో నరసింహుడుతో పాటు మరో 50 కుటుం బాలు మాజీ మంత్రి సమక్షంలో బుధవారం టిడిపిలో చేరాయి. గ్రామానికి చేరుకున్న మాజీమంత్రి భూమా అఖిలప్రియ,భార్గవరామ్ లకు కు టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున గజమాలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో వైసీపీ నాయకుల అక్రమాలు చూడలేక టిడిపి లో చేరుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, గుండాలు, రౌడీలుగా మారారన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే టిడిపి అధికారంలోకి రావాలని పిలుపు నిచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడివికి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరాదు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరసింహారెడ్డి, లక్ష్మీరెడ్డి, రమణారెడ్డి, బ్రహ్మంరెడ్డి, హరిసాయినాథ్ రెడ్డి, పుట్టా బాలుడు, రామ్మోహన్, నరహరి, శ్రీనివాసులరెడ్డి, గోపాల్, రాముసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రచార అనుమతుల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-నంద్యాల రూరల్: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వివిధ రాజకీయ పార్టీలు నంద్యాల అసెంబ్లీ మరియు పార్లమెంటు ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచా రాల నిమిత్తము ఎన్నికల అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని నంద్యాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నంద్యాల తహసీల్దారు చంద్రశేఖర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం సింగిల్ విండో విధానం ద్వారా రూపొందించడం జరిగిందన్నారు. వాహనాల వినియోగము,సభలు సమావేశాలు, ర్యాలీలు వాహనాలు ద్వారా ప్రచారం నిర్వహించేందుకు డీజే స్పీకర్లు, ఇంటింటి ప్రచారం, కరపత్రాల పంపిణీ, మరియు జెండాల ప్రదర్శన, తాత్కాలిక పార్టీ కార్యాల ఏర్పాటు కొరకు ఎన్నికల పెట్టిన అధికారి రూపొందించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రైవేటు స్థలాల్లో, భవనాలపై హోర్డింగులు ఏర్పాటు కొరకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అనుమతులు ఇవ్వడానికి లేదని ఆయన పేర్కొన్నారు.

సంక్షేమాభివృద్ధికే ఓటేయండి

విశాలాంధ్ర-చాగలమర్రి: చేసిన సంక్షేమాభివృద్ధిని చూసి ఓటేయాలని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి కోరారు. బుధవారం మండలంలోని మద్దూరులో నియోజకవర్గం వైసీపీ నాయకులు భూమాకిషోర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేపట్టారు. స్వయంగా వెలిసిన ప్రసన్న వెంకటేశ్వర స్వామికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని కిషోర్‌రెడ్డి వర్గీయులు లక్ష్మినారాయణను కలిసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. పార్టీలో సముచిత స్థానం ప్రతి ఒక్కరికి ఉంటుందని ఆయన తెలిపారు. ఇంటింటికెళ్లి ప్రచారం నిర్వహించారు. సింగిల్ విండో అధ్యక్షులు దస్తగిరి, సాల్మోను, షరీఫ్‌లు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అధికారులు రాజకీయ పార్టీల కార్యక్రమంలో పాల్గొనవద్దు

విశాలాంధ్ర- కొత్తపల్లి : ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పలు శాఖల అధికారులు ఏ రాజకీయ పార్టీ కార్యక్రమంలో పాల్గొనవద్దని ఎంపీడీవో జవహర్‌బాబు సూచించారు. బుధవారం ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పనిచేస్తున్న పలు శాఖల అధికారులు ఏరాజకీయ పార్టీ కార్యక్రమంలో పాల్గొనవద్దన్నారు. అలాగే ఉపాధి సిబ్బంది సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు ఏ రాజకీయ పార్టీకి అనుగుణంగా నడుచుకోవద్దని చూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలక్షన్ కమీషన్ నిబందనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఎవ్వరైన నిబందనలు అతిక్రమిస్తే సస్పెండ్, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అదే విధంగా 2023-24 గానూ లేబర్ నిర్ధేశిత లక్ష్యాలను అధిగమించాలని సూచించారు. ప్రతిఉపాధి కూలికి 100 రోజుల పనిదినాలు కల్పించాలని సూచించారు. అదేవిధంగా కొలతల ప్రకారం పనులు చేయించాలని సూచించారు. కూలీల సంఖ్యను పెంచే విధంగా కూలీలకు అవగాహన కల్పించాలని చెప్పారు. కార్యక్రమంలో ఏపీఓ రేష్మ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

శుద్ధజల కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల: స్థానిక పద్మావతి నగర్-శృతివనం కాలనీ నందు వీసీ కాలనీకి చెందిన అహ్మద్ హుస్సేన్ (సూరి భాయ్) వారి ఆహ్వానం మేరకు శుద్ధజల కేంద్రాన్ని నంద్యాల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా ప్రారంభించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ తులసిరెడ్డి, జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ ప్రజలు స్వయంఉపాధిపై ఆధారపడడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎవరి కాళ్ళ మీద వాళ్లు నిలబడే విధంగా ఇలాంటి చిన్న చిన్న స్వయం ఉపాధి పనులు చేపట్టాలన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్న, మధ్యతరగతి పరిశ్రమలకు ప్రత్యేక రాయితీలు, బ్యాంకు రుణాల ఇప్పిస్తామని ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకొని మంచి మార్గంలో నడవాలని కోరారు.

దేవస్థానం హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-నంద్యాల అర్బన్ : నంద్యాల పట్టణం బస్టాండ్ సమీపంలో వెలసిన శ్రీఆంజనేయ స్వామి కోదండ రామస్వామి వారి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం బుధవారం దేవాదాయశాఖ తనిఖీ అధికారి ఎస్.శశికుమార్ పర్యవేక్షణలో లెక్కింపు కార్యక్రమం జరి గింది. హుండీ ఆదాయం రు.5,53,906 లు వచ్చినది. గతేదాది కంటే రు.13,434లు అధికంగా వచ్చిందన్నారు. దేవస్థానం చైర్మన్ చెన్నా వెంకటేశ్వర్లు, ధర్మకర్తలు విజయలక్ష్మి, చిన్న మాతంగి జిమ్మిస్వరి, లక్ష్మీదేవి, ఎం సుబ్బరాయుడు, దేవస్థానం ప్రధాన అర్చకులు జీవి సుబ్బయ్య, బాలాజీ సేవా ట్రస్ట్, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-బనగానపల్లె: మండల పరిధిలోని నందవరంలోని శ్రీచౌడేశ్వరీదేవి దేవస్థానం హుండీ లెక్కించగా రూ.34,67,030 ల నగదు, 33 గ్రాముల బంగారం, 330 గ్రాముల వెండి లభించినట్లు కార్యనిర్వ హణాధికారి కామేశ్వరమ్మ తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో నందవరం ఏపీజి బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. పర్యవేక్షణ అధికారి పి. హరిచంద్రరెడ్డి ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమం జరిగింది.

ఘనంగా టంగుటూరు పెద్దమ్మ జాతర

విశాలాంధ్ర-బనగానపల్లె: మండల పరిధిలోని టంగుటూరు పెద్దమ్మ జాతర గ్రామపెద్దలు, ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి గ్రామస్తులు, భక్తులు జంతుబలులు బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. పెద్దసంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కొన్ని వందల సంవత్సరాల నుంచి నిరంతరాయంగా దేవర జరుగుతూ ఉండడం విశేషం. మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 21, మార్చి 2024

ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం చేసిన బిజెపి వైసీపీ- ఏఐవైఎఫ్

విశాలాంధ్ర – కర్నూలు : యువతను నట్టేట ముంచిన మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపుదామని, ఓటు హక్కు ద్వారా ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను ఇంటికి సాగనంపుదామని ఏఐవైఎఫ్ రాష్ట్ర అ ద్యక్షులు రాజేంద్ర యువతకు పిలుపు నిచ్చారు. బుధవారం శ్రీశైలంలో జరిగిన ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్ర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా పేరుతో ఓటు హక్కు యువత బాధ్యత అనే అంశం పైన ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శ్రీశైలం నియోజకవర్గం సున్నిపెంట మండలంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్ర గారు పాల్గొని ప్రసంగించడం జరిగింది . ఈ సదస్సుకు ఏఐవైఎఫ్ శ్రీశైలం నియోజకవర్గం కార్యదర్శి లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు , ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు మల్లికార్జున, శ్రీశైలం నియోజకవర్గం నాయకులు రాజు సైదులు, శ్రీను, మహేష్, రాజు, శివ మరియు నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

23న అమరుల వీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : అమరవీరుల దినోత్సవం సందర్భంగా సర్దార్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లను స్మరించుకుంటూ వారిచరిత్రను నేటి యువతకు తెలిపే విధంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించి, సామాజిక సేవా కార్యక్రమాలలో విరివిగా పాల్గొనాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, కారుమంచిలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిఆర్ భవన్ నందు ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్‌జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసులు కారుమంచిలు మాట్లాడుతూ12 ఏళ్ల వయసులోనే స్వాతంత్ర ఉద్యమనాయకుల రక్తంతో తడిచిన జలియన్ వాలాబాగ్ నేలను ముద్దాడి,14 ఏళ్ల వయసులోనే స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. లజపతిరాయ్ మరణానికి ప్రతికారం తీర్చుకోవాలని భావించిన భగత్ సింగ్, రాజ్‌గురు , సుఖ్‌దేవ్ లు కలిసి ఆ బ్రిటిష్ పోలీసు అధికారి స్కాట్‌ను ఉరితీయాలని ప్లాన్ చేశారని, అందులో భాగంగా1929 ఏప్రిల్ 8న ఢిల్లీలోని సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీపై ముగ్గురూ బాంబులు వేశారని చెప్పారు. జేమ్స్ స్కాట్ అనుకొని పొరపాటున జార్జ్ శాండర్స్ అనే కానిస్టేబుల్‌ను కాల్చి చంపారని, ఆ తరువాత **'ఇంక్విలాబ్ జిందాబాద్'.** విప్లవం.. వర్ధిల్లాలనే నినాదంతో పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. 23 ఏళ్ల వయసుకే ఉరితాడు వర్ణమాల స్వీకరించి దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప దేశభక్తి గల నాయకులు సర్దార్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు అని వారు కొనియాడారు. యువత ఉద్యమాలు గ్రహించిన బ్రిటిష్ ప్రభుత్వం దేశ ప్రజలంతా నిద్రిస్తున్న సమయంలో గుట్టుచప్పుడు కాకుండా అనుకున్న సమయం కంటే ఒకరోజు ముందే అంటే 1931 మార్చి 23న రాత్రి 7.30 గంటలకు విప్లవకారులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను ఉరితీసిందని చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకొని నేటి యువత దేశంలో జరుగుతున్న అవినీతి అత్యాచారాలకు, పాలకులు తెస్తున్న నల్లచట్టాలకు వ్యతిరేకంగా, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. అప్పుడే యువత భగత్ సింగ్ కు ఇచ్చే ఘనమైన నివాళులని వారు పేర్కొన్నారు. ఈనెల 23న జిల్లావ్యాప్తంగా సర్దార్ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్, వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలను నివేసి నివాళులర్పించడంతోపాటు వివిధ సామాజిక సేవకార్యక్రమాల్లో పాల్గొనాలని వారు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేవర్స్ బీసన్న, రాజీవ్, రమేషు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర–హెరాళగుండ : హొలగుంద పోలీస్ స్టేషన్ పరిధిలోని హెబ్బటంలో బుధవారం అక్రమ కర్ణాటక మద్యం రవాణా చేస్తుండగా మెరుపు దాడి చేసి పట్టుకున్నట్లు ఎస్సై పెద్దయ్య నాయుడు తెలిపారు. కర్ణాటక మద్యం 768 ప్యాకెట్లను స్వాధీన పరుచుకుని ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. నిం దితులపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా మండలంలో అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మండలంలో అక్రమ కర్ణాటక సార నిరోధానికి అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. దాడుల్లో రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశామన్నారు. పోలీసులు సిబ్బందిపెద్దన్న, జనార్దన్, రామాంజనేయరెడ్డి, అనిల్ కుమార్, రాజగోపాల్, పాల్గొన్నారు.

ఆంజనేయస్వామిని దర్శించుకున్న టీడీపీ అభ్యర్థి

విశాలాంధ్ర – పెద్దకడబూరు : మండల పరిధిలోని చిన్నకడబూరులో వెలసిన శ్రీ ఆంజనేయస్వామిని బుధవారం మంత్రాలయం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఇంటి దైవమైన శ్రీ ఆంజనేయస్వామికి రాఘవేంద్ర రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి ఆశిస్సులతో ఎన్నికల ప్రచారానికి వెళుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు హనుమంతరెడ్డి, విజయ్ కుమార్,సురేష్ నాయుడు, నరసన్న, సిద్ధప్ప, సుదర్శనం, లక్ష్మన్న, ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

మార్లమడకి సెబ్ చెక్‌పోస్టుకు సీసీ కెమెరాలు ఏర్పాటు

విశాలాంధ్ర–హెరాళగుండ : మండలంలోని మార్లమడకి సెబ్ చెక్ పోస్ట్‌కు రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని సెబ్ ఎస్సై రామమూర్తి బుధవారం తెలిపారు. ఎన్నికలు సందర్భంగా మెగా కెమెరాలు 24 గంటలు పని చేస్తాయని కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమ మద్యం, బంగారం, నగదు, రవాణా కాకుండా అరికట్టడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు .జిల్లా అధికారుల పర్యవేక్షణలో సీసీ కెమెరాలు పనిచేస్తాయన్నారు. రోజు వాహనాలను తనిఖీ చేస్తున్నామని ఎలాంటి అక్రమ మద్యం రవాణా కాకుండా గట్టి నిఘ ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు మద్యం బంగారాన్ని తరలించాలంటే తగిన ఆధారాలను చూపించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల నిబంధనలకు లోబడి ఉండాల్సి ఉంటుందన్నారు నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు .ఎలాంటి వాహనమైన సరే చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేయించుకుని వెళ్లాలని లేకపోతే పోలీస్ చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

కడు రమణీయం బసవేశ్వర స్వామి రథోత్సవం

విశాలాంధ్ర–కోసిగి : మండల పరిధిలోని జంపాపురం గ్రామ ఆరాధ్య

దైవం బసవేశ్వర స్వామి రథోత్సవం బుధవారం రమణీయంగా, కన్నుల పండుగగా జరిగింది. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామి వారికి ఫల , పుష్ప అలంకరణ, ఆకు పూజ, మహా మంగళ హారతులు, తుంగభద్ర జలాల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు సీతారామిరెడ్డి, రాందాసు, లేపాక్షిరెడ్డిల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ దీపాలతో అలంకరించారు. స్వామివారిని దర్శించుకోవడానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రత్యేకంగా రాంపురం గ్రామం నుంచి స్వామివారికి తమలపాకులు, అరటి చెట్లతో ప్రత్యేకంగా పూజలు చేస్తారు. స్వామివారిని దర్శించుకుంటే సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల్లో నమ్మకం. జంపాపురం గ్రామ ఆరాధ్య దైవం కావడంతో గ్రామంలోని ప్రతి ఇంటిలో రెండు మూడు పేర్లు బసవేశ్వర స్వామి పేరు వచ్చే విధంగా నామకరణం చేసుకుంటారు. సాయంత్రం అశేష జనవాహిని మధ్య గుడి నుంచి గ్రామ పురవీధుల గుండా రథోత్సవాన్ని లాగారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోసిగి సీఐ ప్రసాద్ , ఎస్సై సతీష్ కుమార్ ల ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. వైసీపీ,టీడీపీ నాయకులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ రథోత్సవంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎర్రబాడులో ఘనంగా దేవర మహోత్సవం

విశాలాంధ్ర–కృష్ణగిరి : ఎర్రబాడులో మారెమ్మ, కర్రెమ్మ, పెద్దమ్మ దేవతల మహోత్సవం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెల్లవారుజామున పోతులను ఊరేగించి దేవతలకు పోతులను బలి అర్పించినట్లు వారు తెలిపారు. అనంతరం భక్తులు ప్రతి ఇంటి నుండి తాష తప్పట్లు భాజ భజంత్రీలతో బానకుండలతో ఊరేగింపుతో వెళ్లి దేవతలకు నైవేద్యం సమర్పించారు. గ్రామంలో ఉన్న భక్తులు చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారని వారు తెలిపారు.

మట్కా బీటర్ల అరెస్ట్

విశాలాంధ్ర–కోడుమూరు: నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరులో ఆరుగురు మట్కాబీటర్లను అరెస్టు చేసి పట్టుకున్నట్లు సీఐ మన్సరుద్దీన్ తెలిపారు. ఈ మేరకు సోమవారం సీఐ స్థానిక సర్కిల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కోడుమూరులో ఆయా ప్రాంతాల్లో ఆరుగురు మట్కా రాస్తుండగావారిని పట్టుకుని,రూ. 24,200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. బోయ చిన్న రాముడు,తెలుగు రవికుమార్, మైలే సహదేవ్, గడిగే రాఘవేంద్ర,కమ్మరి శ్రీరాముల ఆచారి,చిన్న మద్దిలేటిలు మట్కా రాస్తుండగా పట్టుకొని అరెస్టు చేశామన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు సీఐ తెలిపారు.

అటవీ అధికారుల నిర్లక్ష్యంతో చిరుత పులి మృతి

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : మండలంలోని సలకలకొండ గ్రామ సమీపాన పంట పొలాల్లో అనుమానాస్పదంగా చిరుత పులి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. చిరుతపులి మృతి చెందిందని సమాచారం తెలుసుకున్న సలకలకొండ,అలసందగుత్తి,బసరకోడు గ్రామాల ప్రజలు తండోపతండాలుగా చూసేందుకు పెద్దఎత్తున తరలివచ్చారు. చిరుతపులి మృతికి ఫారెస్ట్ అధికారులే కారకులు అవుతారని సలకలకొండ గ్రామ ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. సలకలకొండ గ్రామ కొండలో దాదాపు 5 పులులు ఆవాసంగా ఏర్పాటు చేసుకున్నాయని ఫారెస్ట్ అధికారులకు పలుమార్లు విన్నవించిన స్పందించలేదని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. చిరుతపులులు ఫారెస్ట్ అధికారులు బంధించి ఫారెస్ట్ లోకి వదిలినట్లయితే మృతి చెందిన చిరుతపులి బ్రతికి ఉండేదని పలువురు చర్చించుకుంటున్నారు. పలు సందర్భాల్లో గ్రామ సరిహద్దుల్లోకి చిరుత పులి వచ్చి కుక్కలను,మేకలు,వివిధ పెంపుడు జంతువులను ఎత్తుకు వెళ్లే చంపుకు తిన్న సంఘటనలు కూడా ఫారెస్ట్ అధికారులకు తెలిసిన సంబంధం లేదన్నట్టు వ్యవహరించడం దారుణమని గ్రామ ప్రజలే అధికారుల పనితీరుపై అగ్రహ వ్యక్తం చేస్తున్నారు. చిరుత పులి మృతి చెందడానికి ఫారెస్ట్ అధికారులే కారకులు, బాధ్యులు అవుతారని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. ఫారెస్ట్ అధికారులు మిగతా నాలుగు చిరుతలను బంధించి ప్రజలకు ధైర్యాన్ని కల్పిస్తారో..జరిగిన సంఘటనను కంటి తుడుపు చర్యగా భావిస్తూ నిర్లక్ష్యానికి గురవుతారో వేచి చూడాల్సిందే. విశాలాంధ్ర పత్రిక పాత్రికేయుడు ఫారెస్ట్ రేంజ్ అధికారి తేజస్విని వివరణ కోరగా చిరుతపులి మృతి చెందిందని సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకున్నామని,న్యాచురల్‌గానే మృతి చెందిందని ఆమె జరిగిన సంఘటనను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

కర్నూలు అసెంబ్లీ స్థానానికి సీపీఎం పోటీ.. సిపిఎం, సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో–కర్నూలు : కర్నూలు అసెంబ్లీ స్థానానికి సిపిఎం, సీపీఐ ఉమ్మడి అభ్యర్థిగా సిపిఎం నుండి పోటీ చేస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర నాయకులు కే జగన్నాథం తెలియజేశారు. బుధవారం కర్నూలు నగరంలోని ఇందిరాగాంధీ నగర్ లో ఉన్న సిపిఎం జిల్లా కార్యాలయం, సుందరయ్య భవన్లో సిపిఎం, సీపీఐ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. పత్రికా విలేకరుల సమావేశాన్ని ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సీపీఐ, సిపిఎం రెండు పరస్పర సహకారంతో సర్దుబాటుతో ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించాయని, కాంగ్రెస్ పార్టీతో కూడా చర్చలు జరుగుతున్నాయని తెలియజేశారు. జిల్లా కేంద్రంగా ఉన్న కర్నూల్ లో సిపిఎం గా అసెంబ్లీ స్థానానికి పోటీ చేయాలని ఉమ్మడిగా నిర్ణయించినట్లు తెలియజేశారు. సిపిఎం పార్టీని బలపరిచి గెలిపించాలని ఆయన కోరారు. సీపీఐ రాష్ట్ర నాయకులు కే జగన్నాథం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో భాగంగా సీపీఐ, సిపిఎం, కాంగ్రెస్ మరికొన్ని పార్టీలతో కలిసి నిరంకుశ బిజెపి పార్టీని దేశవ్యాప్తంగా ఓడించాలని నిర్ణయించామన్నారు. సీపీఐ నుండి కర్నూలు పార్లమెంట్ స్థానంతో పాటు ఆదోని, ఆలూరు నుండి పోటీ చేయాలని జిల్లా పార్టీగా నిర్ణయించి, రాష్ట్ర పార్టీ ఆమోదానికి పంపించామన్నారు. కర్నూలు అసెంబ్లీ స్థానానికి సిపిఎం అభ్యర్థికి సంపూర్ణ మద్దతుతో బలపరుస్తున్నామన్నారు. కష్టజీవుల అభ్యర్థులుగా బరిలో దిగుతున్న సిపిఎం, సీపీఐ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. పత్రికా విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ, కే రామకృష్ణ, సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, నగర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రశేఖర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ ఒకరు మృతి

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మండల పరిధిలోని మేకడోణ, నౌలేకల్ గ్రామాల మధ్య ఎల్లెల్సీ కాలవపై ఎదురెదురుగా వస్తున్న రెండు స్కూటర్లు ఢీ కొని పెద్దతుంబళం గ్రామానికి చెందిన బసవరాజు (32) అనే యువకుడు మృతి బుధవారం చెందాడు. నౌలేకల్ గ్రామంలో వెలసిన శ్రీ బంగారమ్మ అవ్వ దేవర మహోత్సవం సందర్భంగా ఎల్లెల్సీ వెంబడి రహదారిలో రద్దీ ఎక్కువగా ఉంది. రహదారిలో ఎదురెదురుగా వెళుతున్న రెండు స్కూటర్లు బలంగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో పెద్ద తుంబళంకు చెందిన బసవరాజు అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. చుట్టుప్రక్కల వారు అప్రమత్తమై చికిత్స నిమిత్తం ఆదోనికి తరలించగా మార్గమధ్యంలోనే మృతి చెందారు. దీంతో బంధువులు శోక సంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనపై ఎస్ఐ మహేష్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ముస్లింలకు మేలు జరగాలంటే టీడీపీ రావాలి

విశాలాంధ్ర–కర్నూలు: తెలుగుదేశం ప్రభుత్వంలోనే ముస్లింలందరికీ మే లు జరిగిందని కర్నూలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. నగరం లోని మౌర్య ఇన్‌లో 4వ వార్డుకు చెందిన పలువురు వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టి.జి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లింల కోసం తీసుకొచ్చిన దుల్హన్ పథకానికి ఈ ప్రభుత్వంలో నిబంధనలు పెట్టి అర్హులకు అందకుండా చేశారన్నారు. ప్రతి పేద ముస్లిం రంజాన్ పండు గను సంతోషంగా జరుపుకోవాలని తీసుకొచ్చిన రంజాన్ తోఫాను సైతం ఈ ప్రభుత్వంలో ఇవ్వడం లేదన్నారు. ఇవన్నీ ముస్లింలు గుర్తించాలన్నారు. ఏ విధంగా చూసినా ముస్లింలకు లబ్ది పొందింది టీడీపీ హయాంలోనేనని ఆయన వివరిం చారు. తమను గెలిపించేందుకు ప్రతి ముస్లిం తరలిరావాలన్నారు. కర్నూల్లో తా ను గెలిస్తే ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. తమ ప్రభుత్వంలో తీసుకొచ్చే ఉచిత ఇసుక విధానం వల్ల భవన నిర్మాణ రంగంలో పనిచేసే వారందరికీ మేలు జరుగుతుందన్నారు. మున్వార్ ఆధ్వర్యంలో అఫ్సర్, మెహబూబ్, షఫి, హనీఫ్, మాలిక్, ఖాజులు టీడీపీలో చేరారు. వార్డు ఇంచార్జి ఊట్ల రమేష్, సయ్యద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోపు పరిష్కరించండి

విశాలాంధ్ర బ్యూరో –కర్నూలు : ఎన్జీఎస్పీ,1950, జిల్లాలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ లకు, సి విజిల్ పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బుధవారం ఉదయం ఎన్నికల అంశాలపై ఆర్వో లు, మునిసిపల్ కమిషనర్ లు,తహశీల్దార్లు, ఎంపిడిఓ లతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలకు ప్రభుత్వ ప్రదేశాలలో హోర్డింగ్ లు ఉన్నప్పటికీ అందులో ఎటువంటి రాజకీయ అడ్వర్టైజ్మెంట్లను అనుమతించకూడదని, అందులో కేవలం స్వీప్ యాక్టివిటీస్, ఎన్నికలకు సంబంధించిన అత్యవసర మెసేజ్ లు తప్ప రాజకీయ అడ్వర్టైజ్మెంట్లను అనుమతించకూడదని కలెక్టర్ తెలిపారు. కేవలం హైవే, మెయిన్ రోడ్డుల మీద ఉండే పెద్ద పెద్ద హోర్డింగ్ లు ఉన్న వాటిలో మాత్రమే పొలిటికల్ అడ్వర్టైజ్మెంట్ లు చేయాలని, అందులో కూడా ఏ ఒక రాజకీయ పార్టీకి లేదా వ్యక్తికి పూర్తిగా కేటాయించడం జరగకూడదని, అన్ని రాజకీయ పార్టీలకు సమానంగా ఉండేలా చూసుకోవాలన్నారు..అదే విధంగా ఇప్పటికే ఉన్న హోర్డింగ్ లు తప్ప కొత్తవి ఏర్పాటు చేయకూడదన్నారు.. ప్రైవేటు భవనాలపై వాల్ పెయింట్స్ తో రాతలకు అనుమతిలేదని, తాత్కాలికంగా తొలగించదగిన జెండాలు, పోస్టర్లను పెట్టుకోవచ్చునన్నారు. ప్రైవేట్ ఇళ్లు, ప్రైవేట్ కాంప్లెక్స్ ల మీద కూడా ముందు నుండి పెద్ద పెద్ద హోర్డింగ్ లు ఉన్న వాటికి అనుమతులు ఇవ్వడం జరుగుతుందని, అలా అని కొత్తగా ఇళ్లు తీసుకొని హోర్డింగ్ లాంటివి పెట్టడం చేయకూడదన్నారు. ఈ మధ్య కాలంలో బిల్డింగ్ మొత్తం డిజిటల్ స్క్రీన్లను ఏర్పాటు చేసి వాటిలో యాడ్స్ వేసుకోవడం లాంటివి జరుగుతున్నాయని అటువంటి వాటికి కూడా పురపాలక సంస్థ నుండి ముందస్తు అనుమతులు ఉండాల్సిందే తప్ప ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. సి విజిల్ పోర్టల్ లో వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించడంలో కేవలం 75 శాతమే సాధించామని 100 శాతంకి చేరే విధంగా చూసుకోవాలన్నారు. అదే విధంగా 24 గంటలు, 48 గంటలు, 72 గంటలకు సంబంధించిన ఫిర్యాదుల నివేదికలను ఎప్పటికప్పుడు పంపించాలని జిల్లా పరిషత్ సీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఏ నియోజకవర్గంలో ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, ఎన్నిటిని డ్రాప్ చేశారు, ఎన్నిటిని స్వీకరించారు అనే కారణాలతో కూడిన నివేదికలను పంపాలని జిల్లా పరిషత్ సీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో స్వీప్ యాక్టివిటీస్ ముమ్మరంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు..ఇందుకు సంబంధించి సమావేశాలు, ర్యాలీలు ఎప్పుడు ఎక్కడ నిర్వహించాలనే షెడ్యూల్ రూపొందించుకోవాలని, సంబంధిత సమావేశాలలో, ర్యాలీల్లో తాను కూడా పాల్గొంటానని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో, నియోజకవర్గస్థాయిలో పిఓ, ఎపిఓ లకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని, సంబంధిత శిక్షణ తరగతులలో మాస్టర్ ట్రైనర్ లు కాకుండా రిటర్నింగ్ అధికారులే శిక్షణ తరగతులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. జిల్లాస్థాయి శిక్షణ తరగతిని మార్చి నెల లోపు నిర్వహించడం జరుగుతుందని, నియోజకవర్గ శిక్షణ తరగతిని ఏప్రిల్ 10వ తేది లోపు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. టెలికాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కర్నూలు ఆర్డీఓ శేషి రెడ్డి, పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ కాంగ్రెస్‌లో చేరిక

విశాలాంధ్ర బ్యూరో–కర్నూలు : జిల్లాలో వైసీపీకి షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. మంగళవారం నందికొట్కూరు సిట్టింగ్ ఎమ్మెల్యే టీ ఆర్థర్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సంఘటన మరువక ముందే బుధవారం ఉదయం కోడుమూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత పరిగె మురళీకృష్ణ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్‌తీర్థం పుచ్చుకున్నారు. మురళీకృష్ణ 2009లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి కోడుమూరు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014లో పోటీ చేసి ఓటమి పాలైనారు. ఆయన వైసీపీలో చేరారు. వైసీపీ ఆయనకు టీటీడీ బోర్డు సభ్యులుగా ఎంపికచేసింది. 2024 ఎన్నికల్లో ఆయన కోడుమూరు నుండి పోటీ చేయాలని ఆశించినా అదిష్టానం మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ, సిట్టింగ్ ఎమ్మెల్యే సుధాకర్‌బాబును కాదని ఆదిమూలపు సతీష్‌కు సీటు కేటాయించింది. దీంతో మురళీకృష్ణ అనుచరులు పెద్దఎత్తున నియోజకవర్గంలో నిరసనలు తెలియచేశారు. కోట్ల అనుచరుడుగా గుర్తింపు ఉన్న మురళీకృష్ణ వైసీపీని వీడి కాంగ్రెస్‌పార్టీలో చేరడం వైసీపీకి ఇబ్బందికరంగా మారుతుందంటున్నారు. వైసీపీ అదిష్టానం స్థానికేతరులకు సీటు కేటాయించడంపై కోడుమూరు, నందికొట్కూరు వైసీపీలో తీవ్ర అసమ్మతి ఏర్పడింది. దీంతో సీటు ఆశించి రాని వాళ్లు కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు.

కొత్త ఓటర్ కోసం దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర–హెరాళగుండ : మండలంలోని అర్హులైన యువతి, యువకులు కొత్త ఓటర్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆలూరు అసెంబ్లీ అసిస్టెంట్ ఎలక్ట్రాన్ ఆఫీసర్ తహశీల్దార్ ఏయం ప్రసాద్ కోరారు .తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ 1.1.2024 సంవత్సరానికి 18 ఏళ్లు పూర్తిగా నిండిన వారు అర్హులన్నారు. వచ్చే అసెంబ్లీ ,పార్లమెంట్ ఎన్నికల్లో కొత్త వారికి ఓటు హక్కు కల్పిస్తామన్నారు. కొత్త ఓటుహక్కు కోసం అర్హులైన వారు పోలింగ్ బూత్ లెవెల్ ఆఫీసర్ మరియు ఆన్లైన్ ద్వారాగాని దరఖాస్తు చేసుకుంటే విచారించి ఓటు హక్కు కల్పిస్తామన్నారు .మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి లోటు కలగకుండా అన్ని వసతులు కల్పించడానికి చర్యలు తీసుకుంటామన్నారు .ఇప్పటికీ మండలంలో ఎంసీసీ టీం నియమించామని అలాగే సెక్టరల్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని ఆలూరు అసెంబ్లీ ఎలక్ట్రాల్ రిటర్నింగ్ ఆఫీసర్‌గా రాము నాయక్ ఎన్నిక ఏర్పాట్లపై ఆదేశాలిచ్చారన్నారు. ఎక్కడ కానీ రాజకీయ నాయకులు ఫోటోలో ఉన్న ఫ్లెక్సీలు బ్యానర్లు ఉండకూడదు అని ఉంటే వెంటనే తొలగించాలని కోరారు. ఎన్నికల నిబంధనలు అమల్లో ఉన్నందున ప్రజలు ఎన్నికల నియమాలని తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

మొదటి సెమిస్టర్ ప్రారంభం

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్ : రాయలసీమ విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదటి సెమిస్టర్ పరీక్షలు బుధవారం రాయలసీమ యూనివర్సిటీ నందికొట్కూరు, నంద్యాల, ఆళ్లగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఆదోని జ్యోతిర్మయి డిగ్రీ కళాశాలలో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 364 గాను పరీక్షకు హాజరైన విద్యార్థిని, విద్యార్థులు 320 మాత్రమే హాజరైనారు. 44 మంది గైరు హాజరైనారు. 88% మాత్రమే హాజరైనట్లు వారు పేర్కొన్నారు.

పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర– హెరాళగుండ : మండల కేంద్రంలోని హెరాళగుండ ఈ బీసీ కాలనీమసీదు వద్దడ్రైనేజీలో చెత్తాచెదారం పూడికతో నిండిపోయి దుర్గంధంగా మారిందని మాషా అల్లా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు చికెన్ మా భాష, సంఘం నాయకులు కుద్లూర్ ఉమర్, ముల్లాఇమ్రాన్ బుధవారం పంచాయితీ అధికారులకు ఫిర్యాదు చేశారు. మాషాఅల్లా వెల్ఫేర్ సొసైటీ సంఘం అధ్యక్షుడు చికెన్ మా భాష మాట్లాడుతూ రంజాన్ నెల సందర్భంగా ముస్లింసోదరులు అధికసంఖ్యలో ఉపవాసాలు పాటిస్తున్నారని పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య లోపించకుండా చర్యలు చేపట్టాలని డ్రైనేజీలో పేరుకుపోయిన పూడికను వెంటనే ఎత్తివేయాలని కోరారు. విద్యుత్ దీపాలు మంచినీటి సరఫరా సక్రమంగా చేయాలని కోరారు. విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరాను అందించాలని విజ్ఞప్తి చేశారు. డ్రైనేజీ లో చెత్తాచెదారం నిండిపోవడంతో మురికి నీరు ప్రవహించక దుర్వాసన వెదజల్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. గ్రామకార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ పంచాయితీ పారిశుధ్యం సిబ్బంది ద్వారా డ్రైనేజీలలో పేరుకుపోయిన పూడికను వెంటనే ఎత్తి వేస్తామని సమాధానం ఇచ్చారు.

జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్ : మహారాష్ట్ర రాష్ట్రంలోని ఔరంగబాద్‌లో ఈనెల 29 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరిగే సబ్ జూనియర్ జాతీయస్థాయి బాలబాలికల సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్‌లో జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు జగన్, కృతికలు ఎంపికయ్యారు. అనంతపురం ఆర్డీటీలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీల్లో క్రీడా నైపుణ్యాలను కనబరిచిన ఫలితంగా జాతీయ స్థాయికి ఎంపికైనట్టు జిల్లా సాఫ్ట్ బాల్ సంఘం అధ్యక్షులు ఎన్.జాకీర్ హుస్సేన్, కార్యదర్శి కె. విజయ్ కుమార్ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కర్నూల్ ఔట్ డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమం లో డి.ఎస్.డి.ఓ. బి. భూపతి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ స్థాయి కి ఎంపికైన క్రీడాకారులను అభినందించి పుష్ప గుచ్చలను అందచేసి సత్కరించారు. జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి జిల్లాకు పెరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె విజయ్ కుమార్, కోశాధికారి అయ్యన్న గౌడ్, జాయింట్ సెక్రటరీ ఉమా మహేశ్వరి , మరియు సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

అభ్యర్థుల ఖర్చులు పరిమితికి మించరాదు - జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-నంద్యాల: 2024 సార్వత్రిక ఎన్ని కలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహిం చేందుకు భారత ఎన్నికల సంఘం సూచించిన ఎన్నికల ప్రవర్తన నియమావళిని తు.చ తప్పక పాటించి సహకరించాలని కలెక్టర్, జిల్లా ఎన్ని కలఅధికారి డా.కె.శ్రీనివాసులు రాజకీయ పార్టీ ల ప్రతినిధులను సూచించారు. కలెక్టర్ ఛాంబ ర్‌లో ఎన్నికల నిర్వహణ, రాజకీయపార్టీ అభ్యర్థులు చేయాల్సిన ఖర్చు లపై జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి అన్ని రాజ కీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశం లో డీఆర్వో ఎ.పద్మజ, కాంగ్రెస్ పార్టీ తరఫున సయ్యద్ రియాజ్‌భాష, టీడీపీ నుండి శివరామిరెడ్డి, బీఎస్పీ తరఫున శ్రీనివాసులు, వైసీపీ తరఫున అనిల్ అమృత రాజు, సిపిఐ(ఎం) పార్టీ తరఫున నరసింహులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీని వాసులు మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో 18-04-2024 ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణకు చివరి తేది 25-04-2024, నామినేషన్ల పరిశీలన 26-04-2024, నామినేషన్ల ఉపసంహరణ 29-04-2024, పోలింగ్ తేది 13-05-2024, కౌంటింగ్ తేది 04-06-2024 ఉంటుందన్నారు. ఈ మేరకు పోటీ చేసే అభ్యర్థుల ఖర్చు వివరాలను లెక్కించేందుకు ఐదు రకాల టీంలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3 ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, 10 స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్స్, వీడియో సర్వైలెన్స్ టీమ్స్ పర్యవేక్షిస్తాయని దీంతో పాటు పెయిడ్ న్యూస్ రేట్లను, సమావేశాల నిర్వహణకు, హాజరయ్యే ప్రజలు ఖర్చు పెట్టే అల్పాహార, భోజనం రేట్లు, ఇతర రిఫ్రెష్మెంట్లను నిర్ధారించిన రేట్లకు లెక్క కట్టి సంబంధిత పార్టీ లేదా అభ్యర్థి ఖాతాలో పొందుపరుస్తామని కలెక్టర్ తెలిపారు. పార్లమెంటరీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి ఖర్చు 95 లక్షల రూపాయలకు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థి ఖర్చు 40 లక్షల రూపాయలకు మించరాదని కలెక్టర్ తెలిపారు.

వైసీపీ అరాచకమే టీడీపీకి బలం-గౌరు దంపతులు

విశాలాంధ్ర -గడివేముల: అధికార వైసీపీ అరాచకమే తెలుగుదేశం పార్టీకి బలమని గౌరుదంపతులు పేర్కొన్నారు. మండల కేంద్రమైన గడివేముల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం మండలంలోని అన్ని గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నందికొట్కూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గౌరు వెంకట్ రెడ్డి, పాణ్యం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గౌరు చరిత రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికునిగా పనిచేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఓటర్ లిస్ట్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని గ్రామంలో లేనివారు ఓట్లను దొంగల ఓట్లను తొలగించుకోవాలని అన్నారు. ఎవరైనా గ్రామంలో ఓటు లేకపోతే ఆన్లైన్ ద్వారా ఓటు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. రాష్ట్రంలో రాక్షస పాలన చేశారని ఆపాలనకు అంతం చేయాలని సూచించారు. సార్వత్రిక ఎన్నికలకు 55 రోజులు సమయం ఉందని చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ, శంకరావం అను కార్యక్రమాలకు డోర్ టు డోర్ ప్రచారానికి బిజెపి, జనసేన పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించాలని తెలిపారు. పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేసి ఎంపీ అభ్యర్థిని ఎమ్మెల్యే అభ్యర్థిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశం పార్టీకి గెలిపించాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు గౌరు దంపతులు కోరారు. వైసిపి నాయకులు అరాచకం పై ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని ఎన్నికలు ఎప్పుడు వస్తాయో తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు ఓటు వేయాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు అన్ని రకాలుగా రిజర్వేషన్లను ఏర్పాటు చేస్తుందని గౌరు చరిత రెడ్డి తెలిపారు. ముస్లిం మైనార్టీ సోదరులు ఎవరు అధైర్య పడవద్దని ముస్లిం సోదరులకు తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఎన్ని పథకాలు ఇచ్చారు అన్నిటికీ మించి మంచి పథకాలు అందిస్తారని తెలిపారు. రాష్ట్రంలో జగన్ సైకో పరిపాలన చేశాడని గ్రామాల్లో ఎక్కడ అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఎక్కడ చూసినాతెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధి కనబడుతుంది అన్నారు. కేవలం మూడు కోట్లతో అలగనూరు రిజర్వాయర్ కట్ట పనులను చేయకపోవడం చాలా దారుణం అన్నారు. వైసీపీ పార్టీ నిర్లక్ష్యం వల్లనే నేడు అలగనూరు రిజర్వాయర్ కట్ట పనులు 30 కోట్ల చేరిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అలుగునూర్ రిజర్వాయర్ పనులను మరియు వెలగమా న్ డ్యామ్ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. బూత్ కమిటీ సభ్యులు ఎన్నికల కోసం బాగా కష్టపడాలని పార్టీ విజయానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు దేశం సత్యనారాయణరెడ్డి, మాజీ జెడ్పిటిసి సీతారామిరెడ్డి, రామచంద్రారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కృష్ణ యాదవ్, శ్రీనివాస యాదవ్, ఎస్సీ రఫీక్, ఫారుక్, రాచమల్లు శ్రీనివాసులు, కంది శ్రీనివాసులు, దిలీప్ కుమార్ రెడ్డి, గణేష్ రెడ్డి, వంగాల మురళీమోహన్ రెడ్డి, హర్షవర్ధన్, సుభద్రమ్మ, లక్ష్మీదేవి, పార్వతమ్మ, జయప్రకాష్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధికే ఓటేయండి

విశాలాంధ్ర-చాగలమర్రి: చేసిన సంక్షేమాభి వృద్ధిని చూసి ఓటేయాలని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి కోరారు. బుధవారం మండలం లోని మద్దూరులో నియోజకవర్గం వైసీపీ నాయ కులు భూమా కిషోర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేపట్టారు.అనంతరం సింగిల్ విండో అధ్యక్షులు దస్తగిరి, గ్రామ నాయకులు సాల్మోను, షరీఫ్ లు ఘనంగా స్వాగతం పలికారు.స్వయంగా వెలిసిన ప్రసన్న వెంకటేశ్వర స్వామికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని కిషోర్‌రెడ్డి వర్గీయులు లక్ష్మీనారాయణను కలిసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. పార్టీలో సముచిత స్థానం ప్రతి ఒక్కరికి ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అంతర్జాలంలో ఉపాధ్యాయుల సీనియారిటీ

విశాలాంధ్ర- కర్నూలు ఎడ్యుకేషన్: పదో తరగతి స్పాట్ వ్యాల్యూషన్ కొరకు కర్నూలు జిల్లాలో వివిధ సబ్జెక్టుల్లో బోధిస్తున్న ఉపాధ్యాయులు యొక్క సీనియార్టీ వివరాలను డివిజన్ వారీగా వెబ్సైట్ నందు ఉంచడం జరిగినది. వారికి వివరాలను సరిచేసుకొని ఏదైనా అభ్యంతరాలు ఉన్నచో వారు వెంట నే డిప్యూటీ విద్యాశాఖ అధికారి గురువారం సాయంత్రం ఐదు గంటల లోపల తెలపాలని డీఈవో శామ్యూల్ ఒక ప్రకటన తెలిపారు.
కర్నూలు జిల్లాలో ఏపీఓఎస్ఎస్ పది తరగతి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు కర్నూలు జిల్లా నుండి ఏపీ ఓఎస్ఎస్ పది పరీక్షకు మొత్తం 964 మంది విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 89 1విద్యార్థి విద్యార్థులు పరీక్ష హాజరు కాగా 73 మంది గేహాజర్ అయ్యారు. ఏపి ఓఎస్ఎస్ ఇంట ర్మీడియట్ పరీక్షకు మొత్తం1,861 మంది విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 1657 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్ష హాజరుకాగా 204 మంది గైహాజరయ్యారు పరిషత్ సంబంధించి మొత్తం 21 పరీక్ష కేంద్రాలకు మరియు ఫ్లయింగ్ స్కార్డు 05 మరియు సిటింగ్స్ కార్డు 21 మంది పరీక్ష కేంద్రాలను పరివేక్షించారని ఒక మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు అయిందని జిల్లా విద్యాశాఖ అధికారి కే . సామ్యూల్ ఒక ప్రకటన తెలిపారు.

నాటు సారా నియంత్రణకు సెబ్ అధికారులు ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర- బనగానపల్లె : ఏఎస్పి సెబ్ నంద్యాల జిల్లా ఆదేశాల మేరకు బనగానపల్లె సెబ్ సీఐ వై.జోగేంద్ర తమ సిబ్బందితో కలిసి బుధవారం నాడు ఉదయం బనగానపల్లె లో అయ్యప్ప స్వామి గుడి వద్ద రూట్ వాచ్ చేస్తుండగా బనగానపల్లె కు చెందిన షేక్ దస్తగిరి అనునతడు తన బైక్ పై 100 లీటర్ల నాటు సారా తరలిస్తూ పట్టుబడ్డాడు. సదరు సారాను బైక్ ను స్వాధీనం చేసుకొని ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్ చేయడమైనది. తదుపరి ఇంటలిజెన్స్ వారి సమాచారం మేరకు రామ తీర్థం అటవీ ప్రాంతంలో దాడులు చేసి 1800 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి 40 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని సారా తయారు చేస్తూ పారిపోయిన ఇద్దరు ముద్దాయిలను రామ తీర్థం కు చెందిన కావేటి శీను, కావేటి బాల మద్దిలేటి గా గుర్తించి వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ వై జోగేంద్ర చెప్పారు. పారిపోయిన ముద్దాయిలను త్వరలో అరెస్ట్ చేస్తామని సీఐ జోగేంద్ర తెలిపారు. ఈ తనిఖీల్లో సీఐ తో పాటు ఎస్సై లు పోతులయ్య, అంజాద్ బాష మరియు సెబ్ సిబ్బంది పాల్గొన్నారు.

నంద్యాల పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్ధిగా..

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పార్లమెంట్ స్థానానికి బెస్త సామాజిక వర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా వెంకట రమణయ్య పోటీ చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయన నంద్యాల శ్రీనివాసనగర్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. రమణయ్య మాట్లాడు తూ రాయలసీమ ప్రాంతంలో బెస్తలు దాదాపు 13 లక్షల మంది, నంద్యాల పార్లమెంట్ పరిధిలో 1.25 వేల మంది ఓటర్లు ఉన్నారన్నారు. రాజకీయంగా టీడీపీ, వైసీపీ పార్టీలు బెస్తలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. బీసీ సామాజిక సాధికారత పేరుతో వైసీపీ, జయహెూ బీసీ అంటూ టీడీపి పార్టీ లు మోసం చేస్తున్నాయాన్నారు.సీమలో బెస్తలకు అసెంబ్లీ, ఎంపీ సీటు కేటా యించక పోవడం దురదృష్టకరమన్నారు. బెస్త సామాజిక వర్గాల తరుపున నంద్యాల పార్లమెంట్ స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా తాను పోటీ చేయా లని రాష్ట్ర బెస్త సంఘాల జెఏసి తరుపున నిర్ణయించినట్లు వెంకట రమణ య్య పేర్కొన్నారు. బీసీ వర్గాలు తనను అందరించాలని వెంకట రమణయ్య కోరారు.సంఘనాయకులు సుబ్బయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్ లను పటిష్టంగా ఉండేలా ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర బ్యూరో- కర్నూలు : సాధారణ ఎన్నికలకు సంబంధించిన రాయలసీమ యూనివర్సిటీలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూమ్‌లను పటిష్టంగా ఏర్పాటు చేయా లని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా.జి. సృ జన ఆదేశించారు.బుధవారం స్థానిక రాయలసీమ యూనివర్సిటీ లో స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా జిల్లా ఎస్పీతో కలిసి జిల్లా కలె క్టర్ డా.జి.సృజన రాయలసీమ యూనివర్సిటీలో ఇంజ నీరింగ్ బ్లాక్, లైఫ్ సైన్స్ బ్లాక్, లైబ్రరీలను పరిశీ లించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీలో 8 నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇంజినీరింగ్ బ్లాక్ లో పాణ్యం, కోడుమూరు, ఆలూరు, ఎమ్మిగ నూరు నియోజకవర్గాలు, లైఫ్ సైన్స్ బ్లాక్ లో కర్నూలు, ఆదోని నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములు కౌంటింగ్ హాల్ లు, లైబ్రరీ బ్లాక్ లో మంత్రాలయం, పత్తికొండ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నా రు. ఇంజనీరింగ్ విభాగంలో స్ట్రాంగ్ రూములకు సం బంధించి ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ హాలుకు సంబంధించి ఇంకా కొన్ని రూము లలో వేస్ట్ మెటీరియల్ ఉందని వాటిని తక్షణమే తొల గించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ర్యాక్ లు కూడా భద్రతతో కూడిన గదిలో ఏర్పాటు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకా కొన్ని గదులు చిన్నగా ఉన్నాయని వాటి మధ్యలో ఉన్న పార్టిషన్ గోడలను తొలగించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, టిడ్కో ఎస్ఈ రాజశేఖర్, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, డిటిసి శ్రీధర్, పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి, కర్నూలు ఆర్డీఓ శేషిరెడ్డి, టౌన్ డిఎస్పీ విజయశేఖర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఒక్క ఛాన్సని నమ్మి మోసపోయాం జగన్..ఇక నీ పాలనకు సెలవు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : మండల కేంద్రమైన కోవెలకుంట్ల లో బుధవారం సుంకేసులమ్మ గుడి ఏరియాలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు సూపర్ 6 కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు బీసీకి ఘన స్వాగతం పలికారు, ప్రజా వేదికను ఉద్దేశించి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ నినాదం పైన పెట్టారాం లోన లొటారం ప్రజలకు త్రాగు నీటి సమస్య కోవెలకుంట్లలో దారుణంగా ఉన్న పట్టించుకోకుండా వైసీపీ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలుగా మొద్దు నిద్ర పోతుందని ఆరోపించారు బీసీ. స్వామి నగర్ ఏరియాలో డ్రైనేజ్ సమస్య తీర్చకుండా ప్రజలను మభ్యపెట్టింది ఈ వైసీపీ ప్రభుత్వం అంటూ బీసీజేఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు.మరోవైపు ఇప్పటికే దాదాపు రూ.11 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసింది వైసీపీ ప్రభుత్వం అప్పు పుట్టకుంటే జీతాలిచ్చే పరిస్థితి కూడా లేని స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చావు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి పెట్టుబడుల్ని రాష్ట్రం నుండి తరిమేశారు. పెట్టుబడి పెట్టేందుకు వచ్చిన వారిపై బెదిరింపులకు దిగారు.జగన్ రెడ్డి ఇప్పటి వరకూ అనుసరించిన విధానాలతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ రావటం లేదు. జగన్ రెడ్డిని ఎప్పుడు గద్దె దించి రాష్ట్రాన్ని బాగు చేసుకుందామా అని ప్రజలు అందరూ ఎదురు చూస్తున్నారు. ఒక్క ఛాన్స్ అని నమ్మి అధికారం ఇచ్చినందుకు నష్టపోయింది చాలు అని ప్రజలంతా గద్దిస్తున్నారు అని మండిపడ్డారు బీసీ జనార్దన్ రెడ్డి. ఈ సందర్భంగా 6 భవిష్యత్తు గ్యారంటి పథకాల గురించి ప్రజలకు బీసీ జనార్థన్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

ప్రజా ప్రయోజన సేవల శాశ్వత లోక్ అదాలత్ లో కేసు సత్వర పరిష్కారం

విశాలాంధ్ర కర్నూలు ఎడ్యుకేషన్ : కర్నూలు జిల్లాకు చెందిన వి. శ్రీనివాసులు (వాది) అనే వ్యక్తి నందికొట్కూరు డిపో బస్సులో కర్నూలు బస్టాండ్ నుండి వెంకయ్యపల్లెకు టిక్కెట్ తీసుకున్నానని, ఎస్.ఎస్. గార్డెన్ స్టాప్‌లో బస్సును ఆపాలని ప్రతివాదులు అయిన డ్రైవర్ కి మరియు కండక్టర్ కి విన్నవించిగా వారు నిరాకరించి మరో స్టాప్‌లో బస్సును ఆపేయడంతో వాది తిరిగి కాలినడకన ఎస్.ఎస్. గార్డెన్‌కు చేరుకొనుటకు ఆలస్యం అయినదని మరియు తన పనిని సకాలంలో చేయలేకపోయాను అని వ్యక్తం చేసారు. ప్రతివాదుల యొక్క నిర్లక్ష్యం మరియు సేవా లోపం కారణంగా వాది శాశ్వత లోక్ అదాలత్ ను ఆశ్రయించాడు. అదాలత్ వారు ఈ విషయాన్ని తెలియచేస్తూ ఏపీ ఆర్టీసీ డిపో మేనేజర్ మరియు సిబ్బంది వారికి నోటీసులు జారి చేసారు. ప్రతివాదులు అయిన డ్రైవర్ మరియు కండక్టర్ బెంచ్ సమక్షం లో పిటిషనర్‌కు తమ బేషరతుగా క్షమాపణలు చెప్పారు మరియు భవిష్యత్తులో ఇది పునరావృతం కాదని హామీ ఇచ్చారు. పిటిషనర్ దానిని అంగీకరించారు మరియు ఫిర్యాదును ముగించడానికి ఒప్పుకున్నారు. ఏపీఆర్టిసి డిపో మేనేజర్ వారు భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తానని హామీ ఇచ్చారు. పై విధంగా శాశ్వత లోక్ అదాలత్ బెంచ్ సమక్షంలో అవార్డును అందజేయటం జరిగింది. శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు ఎం. వెంకట హరినాథ్ సభ్యులు టి.శివ శంకర్ రెడ్డి, డి. రాజు బాబు గారి ఆధ్వర్యంలో వాది మరియు ప్రతివాదులు మరియు ప్రతివాదుల యొక్క న్యాయవాది సి. రాఘవ రెడ్డి సమక్షం లో రాజీ పరిష్కారం జరిగింది. ఆ విధంగా కేసు సత్వరంగా మరియు సామరస్యపూర్వకంగా పరిష్కరించబడినది. కర్నూలు ప్రజలకు తెలియచేయడం ఏమనగా ప్రజా వినియోగ సేవలకు సంబంధించి ఏవైనా కేసులు ఉంటే శాశ్వత లోక్ అదాలత్ ను సంప్రదించి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా సత్వరంగా పరిష్కరించుకోగలరు. శాశ్వత లోక్ అదాలత్ లో రాజీ ద్వారా కాని లేదా తీర్పు ద్వారా కాని కేసు పరిష్కారం జరిగితే, అటువంటి తీర్పుపై అప్పీలు లేదు.

స్వర్ణ శేష వాహనంపై కొలువుతీరిన ప్రహ్లాదవరదుడు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఎగువ, దిగువ అహోబిలాల్లో కొలువుదీరిన స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నారు. ఎగువ అహోబిలంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఉత్సవమూర్తి జ్వాల నరసింహ స్వామిని అర్చకులు మోహిని అలంకారంలో ప్రత్యేకంగా అలంకరించారు. పూజలు నిర్వహించిన అనంతరం స్వామిని అహోబిల మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి శరభ వాహనంపై జ్వాల నరసింహ స్వామిని ఆశీనులను చేసి పూజల అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు.
దిగువఅహోబిలంలో : బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం దిగువ అహోబిలంలో ఉత్సవమూర్తులు ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను శేష వాహనంపై అలంకరించి పూజలు నిర్వహించారు. మాడ వీధుల గుండా ఊరేగింపుగా అహోబిలం చేరుకున్న స్వామి, అమ్మవార్లను 46వ పీఠాధిపతి స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి చంద్రప్రభ వాహనంపై ప్రహ్లాద వరద స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు అనంతరం అహోబిలం మాడవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. అహోబిల దేవస్థానానికి రాంకో సిమెంట్ కంపెనీ వారు 50 గేట్లను దేవస్థానానికి అందజేశారు. ఆరు లక్షల రూపాయల విలువ గల 50 భారీ గేట్లను దేవస్థాన ఓఎస్డీ శివప్రసాద్‌కు అందజేశారు.

సంక్షేమాభివృద్ధిని చూసి ఓటేయండి - ఎమ్మెల్యే గంగుల

విశాలాంధ్ర-చాగలమర్రి: చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓట్లు వేయాలని ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి కోరారు. బుధవారం చాగలమర్రి మండలం లోని మద్దూరు గ్రామంలో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, నియోజకవర్గం వైసీపీ నాయ కులు భూమా కిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారా న్ని ప్రారంభించారు.. అనంతరం సింగిల్ విండో అధ్యక్షులు దస్తగిరి, గ్రామ నాయకు లు సాల్మోను, షరీఫ్ లు ఘనంగా స్వాగతం పలికారు.తొలుత గ్రామంలో స్వయంగా వెలిసిన ప్రసన్న వెంకటేశ్వర స్వామికి ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, వైసిపి నాయకులు భూమా కిషోర్ రెడ్డిలు పూజలు నిర్వహించారు
ఈ సందర్భంగా గ్రామంలోని కిషోర్ రెడ్డి వర్గీయులు లక్ష్మీనారాయణను కలిసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. పార్టీలో సముచిత స్థానం ప్రతి ఒక్కరికి ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి, నవరత్నాలను చూసి ఓట్లు వేయాలని కోరారు. ఈ ఎన్నికల్లో పబ్బం గెలుపుకునేందుకు ముక్కోణం తో ప్రజల ముందుకు వచ్చి కల్లిబొల్లి మాటలు చెబుతున్నారని అలాంటి మాటలు నమ్మరాదని సూచించారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు అనుభవం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే నూతన అభివృద్ధి చెందుతుందని పట్టం కడితే రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, రియల్‌ఎస్టేట్, భూదందా, కార్పొరేట్ సంస్థలకు అప్పగించి సర్వనాశనం చేశారన్నారు. 2019 ఎన్నికలకు ముందు రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అధికారమిస్తే రాష్ట్ర వృద్ధిరేటు పెంచి అనేక సంక్షేమ పథకాలను అమలుపరిచి ప్రతి ఇంటికి నవరత్నాలతో పాటు ఇచ్చిన వాగ్దానం కంటే ఇవ్వని వాగ్దానాలు కూడా నెరవేర్చి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. తిరిగి ఎన్నికల్లో కూడా అధికారం ఇస్తే రాష్ట్ర మరింత అభివృద్ధి చేయుటకు అవకాశం ఉంటుందన్నారు. ఎన్నికల్లో కూడా గత ఎన్నికల కదా నన్ను ఆశీర్వదించాలని ఆయన ఓట్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు కుమార్ రెడ్డి ఎంపీపీ వీరభద్రుడు,ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేందర్ రెడ్డి, విజయ డైరీ డైరెక్టర్ గంగుల విజయసింహారెడ్డి, అంబటి మహేశ్వర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు సీనియర్ నాయకులు పత్తి నారాయణ,గణేష్ రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చుండూరు వెంకటరమణ, ఎంపిటిసి లక్ష్మి రెడ్డి, బేబమ్మ, రామ గురువిరెడ్డి, వెంకట్రాంరెడ్డి,జమాల్ సర్పంచ్ లు ప్రతాపరెడ్డి, శ్రీనివాసరెడ్డి బ్రహ్మానందరెడ్డి, రమణారెడ్డి,నాయుడు, ఒంటెద్దు శివారెడ్డి, ప్రతాప్, మల్లేశ్వర్ రెడ్డి, మురళీ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.